క్లుప్తంగా

మంత్రికి వినతి

మహబూబాబాద్ రూరల్: వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న దడవాయిలను మార్కెట్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సరసాని సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, కోశాధికారి వీరన్న, ఉపాధ్యక్షుడు సంజీవ్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

డాక్టరేట్ ప్రదానం



మరిపెడ/మరిపెడ రూరల్: మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని చోక్లతండాకు చెందిన బానోతు కృష్ణకు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ ప్రదానం చేశారు. 'ఏ ఫోనోలాజికల్ స్టడీ ఆఫ్ లంబాడీ అండ్ ఇంగ్లిష్ ఏ డిస్క్రిప్టివ్ స్టడీ' అనే అంశంపై ప్రొఫెసర్ రమేష్, బాలు పర్యవేక్షణలో పరిశీలన చేసి ఓయూకు సమర్పించగా.. కృష్ణకు డాక్టరేట్ ప్రదానం చేశారు.

ఉత్తమ పనితీరుకు అవార్డులు

నెహ్రూసెంటర్: ఎన్పీడీసీఎల్ పరిధిలో ప్రతినెల ఉత్తమ పనితీరు, ఉత్తమ ఇంప్రూవర్స్ గల అధికారులకు ఉత్తమ అవార్డులను అందజేయనున్నట్లు విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ జనగాం నరేష్ బుధవారం తెలిపారు. ఎన్పీడీసీఎల్ పరిధిలో ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక పోటీతత్వాన్ని పెంచి వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన అధికారులకు అవార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు

సత్వర న్యాయం అందించాలి



దంతాలపల్లి: పోలీస్‌స్టేషన్‌కు న్యాయం కోసం వచ్చే బాధితులకు సత్వరమే న్యాయం అందించాలని డీఎస్పీ సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. అనంతరం మహబూబాబాద్ ఏఆర్‌డీఎస్పీ శ్రీనివాస్‌తో కలిసి పోలీస్‌స్టేషన్ వాహనాలను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై పిల్లల రాజు పాల్గొన్నారు.

పీఆర్టీయూతోనే సమస్యల పరిష్కారం

కేసముద్రం: పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తాళ్లపూసపల్లి, కల్వల, కేసముద్రంవిలేజ్ హైస్కూల్లలో, కల్వల మోడల్‌స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు భీరం జనార్దన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, హెచ్‌ఎం.కనకయ్య, నరేందర్ పాల్గొన్నారు.

ఆర్యసమాజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్షాబంధన్

మహబూబాబాద్ రూరల్: ఆర్యసమాజ్ మందిర ట్రస్ట్, పతాంజలి ప్రాణయోగా ఆరోగ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, డీఎస్పీ తిరుపతిరావు, టౌన్ సీఐ దేవేందర్, వైద్యులు జగదీశ్వర్, అర్జున్ రెడ్డి తదితరులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.

'108'లో ప్రసవం



గార్ల: మండలంలోని గుంపెళ్లగూడెం గ్రామానికి చెందిన కన్యాకుమారికి పురిటినొప్పులు రావడంతో 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తున్నారు. మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువ కావడంతో వాహన సిబ్బంది శ్రీనివాస్, సైదులు వాహనంలోనే ఆమెకు డెలివరీ చేయగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది.

బోనాల సందడి



డోర్నకల్: స్థానిక సుభాష్‌వీధి సాయిమందిర్ ప్రాంతవాసులు బుధవారం ముత్యాలమ్మకు బోనాలు చెల్లించుకున్నారు. పలువురు హిజ్రాలు తలపై బోనాలెత్తుకుని డీజే పాటలకు నృత్యాలు చేస్తూ ఊరేగింపుగా ఆలయానికి వచ్చారు.

భారత్ బంద్ విజయవంతం



నెహ్రూసెంటర్: ధర్నా చేస్తున్న నాయకులు



తొర్రూరులో..



మరిపెడలో..

నెహ్రూసెంటర్: దేశంలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని మాలమహానాడు జాతీయ కార్యదర్శి అశోద భాస్కర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ మాలమహానాడు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో బుధవారం భారత్ బంద్ నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, కుమార్, భిక్షం, మహేశ్, ఉపేందర్, ప్రేమ్‌కుమార్, యాకాంతం పాల్గొన్నారు.

మరిపెడ: మాలల ఆత్మగౌరవం కోసమే భారత్‌బంద్ చేపట్టినట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండల అధ్యక్షుడు గుమ్మడి ప్రభాకర్ అన్నారు. భారత్‌బంద్‌లో భాగంగా పట్టణంలో దుకాణాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు బంద్ చేయించినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటమల్లు, సంజీవరావు, వెంకన్న, ఉప్పలయ్య, యేసుదాసు, వినయ్, అప్పయ్య పాల్గొన్నారు.

కేసముద్రం/నెల్లికుదురు: భారత్‌బంద్‌లో భాగంగా బుధవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో మాలమహానాడు ఆధ్వర్యంలో పలు దుకాణాలను బంద్ చేయించారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగెల్లి సుధీర్, దార్ల రామ్మూర్తి, బేతమళ్ల చంద్రయ్య, పప్పుల వెంకన్న పాల్గొన్నారు.

తొర్రూరు: ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ చేపట్టిన భారత్ బంద్‌లో భాగంగా మాలమహానాడు ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా నాయకులు ఎనమల రాకేశ్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఈదునూరి ప్రసాద్, మాల మహానాడు మండల అధ్యక్షుడు అనపర్తి నాగన్న పాల్గొన్నారు.

గూడూరు: ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకిస్తూ మాలమహానాడు చేపట్టిన భారత్‌బంద్ బుధవారం ప్రశాంతంగా జరిగింది. జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్, నాయకులు జయపాల్, తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్: సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావుకు లేదని కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సచివాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందరారావు చెప్పులతో కొడతామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. తాము తలుచుకుంటే గ్రామాల్లో, హైదరాబాదులో ఎక్కడా తిరగనివ్వమని హెచ్చరించారు. రవీందర్ రావు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. సీఎంపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాడు. ఈ సమావేశంలో వార్డ్ కౌన్సిలర్ హరిసింగ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు నిమ్మల శ్రీను, డీసీసీ అధికార ప్రతినిధి అరెందుల వెంకటేశ్వర్లు, పింద్రాల రాందాసు, కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, గొల్లపల్లి ప్రభాకర్, కురెల్లి సతీష్ పాల్గొన్నారు.

సీఎంను విమర్శించే స్థాయి లేదు



మహబూబాబాద్ రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న అంజయ్య

గూడూరు: ఉద్యమకారుడిగా పార్టీలో పబ్బం గడుపుతూ ఎమ్మెల్సీ పదవి చేపట్టిన తక్కెళ్లపల్లి రవీందర్ రావుకు సీఎం రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయికాదని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం వారు వేర్వేరుగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్టి వెంకన్న, వాంకుడోతు కొమ్మాలు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

గార్ల: పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం అని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలానికి మంజూరైన 73 కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ మంగమ్మ, డీటీ సుధాకర్, ఆర్ఐలు రామకృష్ణ, స్వప్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ భూక్యా నాగేశ్వరరావు, పీఏసీఎస్ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే కనకయ్య

మండల కమిటీ ఎన్నిక



యాకాంతం గౌడ్, అధ్యక్షుడు

కేసముద్రం: జనవిజ్ఞాన వేదిక మండల కమిటీ అధ్యక్షుడిగా కేసముద్రంవిలేజ్‌కి చెందిన చిర్ర యాకాంతంగౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. బుధవారం మండలంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా బండారు నరేందర్, కోశాధికారిగా గాడుదుల మోహనకృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా గనె యాదగిరి, చందాగోపి, చెకుముకి కన్వీనర్లుగా నన్నపు రాజు, నర్సింహరాజు, సమతా కన్వీనర్‌గా గనె పావన ఎన్నికయ్యారు.

నెల్లికుదురు: మండలం కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దేశెట్టి యాకన్న, ప్రధాన కార్యదర్శి మర్సకట్ల అనిల్ కుమార్, కోశాధికారి కందికొండ బాబు, ఉపాధ్యక్షులుగా పెద్దూరు వెంకటేశ్వర్లు, కూన సతీష్, చెకుముకి కన్వీనర్లు ఎండీ సలీం, ప్రదీప్ కుమార్, తదితరులను ఎన్నుకున్నారు.

వ్యక్తిగత దూషణలు సరికాదు



మాట్లాడుతున్న రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్: ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావుపై కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు ఘనపురపు అంజయ్య వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని, తీవ్రంగా ఖండిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రుణమాఫీ విషయంలో ఎమ్మెల్సీ రవీందర్‌రావు రాజకీయ కోణంలో మాట్లాడారని, సీఎంపై వ్యక్తిగతంగా మాట్లాడలేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు మంగళంపల్లి కన్నా, జెర్రిపోతుల వెంకన్న, తేళ్ల శ్రీనివాస్, నాయిని రంజిత్, ఎడ్ల వేణుమాదవ్, మార్నేని రఘు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో మాదిగలకు మేలు

నెహ్రూసెంటర్: ఎస్సీ వర్గీకరణ తీర్పు మాదిగ, మాదిగ ఉపకులాలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి బుధవారం పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ ప్రక్రియ చేపట్టి పూర్తి చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు కొన్ని శక్తులు యత్నిస్తున్నాయని ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, రాధా, సుధారాణి, రమా, సమ్మయ్య, దేవి, ఉపేందర్ పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

వృద్ధుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



పండ్లు పంపిణీ చేస్తున్న జడ్జి సరిత

దంతాలపల్లి: వృద్ధుల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. మండలంలోని పెద్దముప్పారంలోని అమ్మ ఒడి అనాథ ఆశ్రమాన్ని బుధవారం ఆమె సందర్శించారు. వృద్ధుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వారికి పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. జడ్జి మాట్లాడుతూ.. వృద్ధులకు ఏవైనా సమస్యలుంటే సీనియర్ సిటిజన్ ఫోరంలో దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. సంతానం పోషించకపోతే చట్టం ద్వారా న్యాయం పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఎస్సై పిల్లల రాజు, ఆశ్రమం నిర్వాహకులు దారం కుమారస్వామి ఉన్నారు.

అంబులెన్స్ తనిఖీ

కురవి: మండల కేంద్రంలో 108 అంబులెన్స్‌ను జిల్లా మేనేజర్ బత్తిని మహేశ్ బుధవారం తనిఖీ చేశారు. వైద్య పరికరాలను, వాటి పనితీరును పరిశీలించారు. ప్రమాద బాధితులు, అనారోగ్య పీడితులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైలట్ జక్కుల వీరన్న, దాసరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

డోర్నకల్: సీరోలు మండలం మన్నెగూడెం జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో బుధవారం ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పరీక్షలు చేసి, 71మందికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యురాలు జ్యోతి, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ శ్రవణ్‌కుమార్, దేవన, వీరన్న పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందుల కొరత

నెహ్రూసెంటర్: ప్రభుత్వ ఆస్పత్రుల్లో మందుల కొరత లేకుండా చూడాలని, రోగులకు కావాల్సిన అన్నిరకాల మందులను అందుబాటులో ఉంచాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రభుత్వ ఆస్పత్రులకు రోగులు వస్తే మందులు లేవని తిప్పి పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులను అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు సూర్యం, యాకయ్య, వెంకటేశ్వర్లు, వీరన్న, రాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కొత్తపల్లి రవి

రైతులను మోసం చేసిన ప్రభుత్వం



మాట్లాడుతున్న శ్రీనివాసరావు

గార్ల: ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలని బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గార్లలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మొత్తం 58.33లక్షల మంది రైతులు ఉంటే, అందులో కేవలం 22లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని, మిగిలిన 36లక్షల మందికి రుణమాఫీ చేయలేదని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలకు మాత్రం షరతులు లేకుండా రుణమాఫీ చేసి, రైతులకు మాత్రం రేషన్‌కార్డు నిబంధన పేరుతో మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఆర్ విమల్‌కుమార్ జైన్, మండల అధ్యక్షుడు శ్రీను, ప్రధాన కార్యదర్శి దేవా, రాంబాబు, వెంకన్న, వీరన్న పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్: ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ అన్నారు. ఆటో యజమానులు, డ్రైవర్లకు టౌన్ పోలీసుస్టేషన్‌లో బుధవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా టౌన్ సీఐ దేవేందర్ మాట్లాడుతూ.. డ్రైవర్లు లైసెన్స్ ఉండాలని, అన్నిరకాల పత్రాలు దగ్గర ఉంచుకుని పోలీసులు, రవాణ శాఖ అధికారులు అడిగిన సమయంలో చూపించాలన్నారు. ఆటోలు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నిలిపి ఉంచి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్త పడాలన్నారు. కార్యక్రమంలో టౌన్ ఎస్సై వెంకటరమణ, ట్రాఫిక్ ఎస్సై నాగేశ్వర్ రావు పాల్గొన్నారు.



కౌన్సెలింగ్ ఇస్తున్న సీఐ దేవేందర్

నిందితులను కఠినంగా శిక్షించాలి



తొర్రూరు: నిరసన తెలుపుతున్న మహిళలు

తొర్రూరు: వైద్యురాలిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ ఎస్.నాగవాణి అన్నారు. వైద్యురాలి హత్యను నిరసిస్తూ శ్రీవాణి ఎడ్యుకేషనల్, సోషల్ సర్వీస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ సేవా తరుణిల ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదుట మౌన ప్రదర్శనతో నిరసన తెలిపారు. నిరసనలో సేవా తరుణి అధ్యక్షురాలు మాదవపెద్ది వాణి, న్యాయవాది విజయ, ప్రతినిధులు రాజసుకన్య, రేణుక పాల్గొన్నారు.

దంతాలపల్లి: అత్యాచార నిందితులను కఠినంగా శిక్షించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న డిమాండ్ చేశారు. వైద్య విద్యార్థినిపై జరిగిన అత్యాచారం ఘటనకు సంఘీభావంగా మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న, గొడిశాల మనోజ్, ఉమేష్, వీరన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

టై, బెల్టుల పంపిణీ

మహబూబాబాద్ అర్బన్: ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య, అన్నిసౌకర్యాలు కల్పిస్తున్నాయని ఎంఈఓ పూల్‌చంద్ అన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని ఈదులపూసపల్లి ప్రైమరీ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గోవర్ధన్, దాత వార్డు కౌన్సిలర్ గుండా స్వప్న రాజశేఖర్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, అనిత, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

మహబూబాబాద్: ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 22న నియోజకవర్గ కేంద్రాల్లో జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

గడ్డిమందు పిచికారీ

డోర్నకల్: స్థానిక మైనారిటీ గురుకుల బాలికల కళాశాల ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలపై బుధవారం పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు గడ్డిమందు పిచికారీ చేశారు. బీజేపీ నాయకుడు లక్ష్మీనారాయణ, మహ్మద్ గఫూర్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

డోర్నకల్: పర్యావరణ పరిరక్షణ, మహిళా సాధికారతే లక్ష్యంగా పని చేస్తున్నామని జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు కె.రాజేశ్వర్ తెలిపారు. స్థానిక జెడ్పీహెచ్‌ఎస్‌లో బుధవారం నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మండల నోడల్ అధికారి ఆంగోత్ లక్ష్మా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణభాను, జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం నర్సింహరావును జేవీవీ ఆధ్వర్యంలో సన్మానించారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

కురవి: మండల కేంద్రంలో దుర్గాకుల సత్యనారాయణ(48) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈమేరకు బుధవారం తండ్రికి కుమార్తె అక్షయ తలకొరివి పెట్టింది. లే.. డాడీ.. ఒక్కసారి మాట్లాడు డాడీ అంటుంటే.. మృతదేహాన్ని చూసేందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని కన్నీటి పర్యంతానికి గురిచేసింది. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, బి.అజయ్‌సారథి, మండల కార్యదర్శి కరణం రాజన్న, నాయకులు రాజేందర్‌కుమార్, నాగేశ్వర్‌రావు నివాళులర్పించారు.

అర్హులందరికీ రుణమాఫీ

కురవి: అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం అందజేస్తున్న రైతు రుణమాఫీ వర్తిస్తుందని సీరోలు మండల వ్యవసాయ శాఖ అధికారి చాయారాజ్ అన్నారు. బుధవారం సీరోలు మండల ఏఓగా ఆమె బాధ్యతలను స్వీకరించారు. కాగా కాంపల్లి క్లస్టర్ ఏఈఓగా భరత్, చింతపల్లి క్లస్టర్ ఏఈఓగా సురేష్, తాళ్లసంకీస క్లస్టర్ ఏఈఓగా రమేష్ బాధ్యతలు స్వీకరించారు.

కూచిపూడిలో చిన్నారి ప్రదర్శన అదుర్స్



తొర్రూరు: యూపీలోని అయోధ్యలో నిర్వహించిన నృత్య ప్రదర్శనల్లో తొర్రూరుకు చెందిన ఎనమల ఐవీ కూచిపూడి నృత్యంతో అందరినీ ఆకట్టుకుంది. చిన్నారికి షీల్డ్, సర్టిఫికెట్ అందించారు.

ఫేక్ ఫోన్ కాల్స్‌తో జాగ్రత్త

నెల్లికుదురు: ఫేక్ పోలీసుల ఫోన్ కాల్స్‌తో జాగ్రత్తగా ఉండాలని ఎస్సై చిర్ర రమేష్ బాబు మండల ప్రజలను కోరారు. బుధవారం ఎస్సై మాట్లాడుతూ.. ఫేక్ ప్రొఫైల్ ఫొటోలతో పోలీసులమని వాట్సాప్ వాయిస్ కాల్, వీడియో కాల్ చేసి మీ అబ్బాయి గ్యాంగ్ రేప్‌లో, డ్రగ్స్ కేసులో నిందితుడని, వెంటనే రూ.50వేలు ఫోన్ పేలో వేస్తే మీ అబ్బాయిని వదిలేస్తామని బ్లాక్ మేల్ కాల్స్ చేస్తున్నట్లు చెప్పారు. నిజమైన పోలీసులు ఫోన్ చేసి బ్లాక్ మేయిల్ చేయరన్నారు.

పండ్ల మొక్కల పంపిణీ

కేసముద్రం: మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఐటీసీ భద్రాచలం సహకారంతో ఎఫర్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పండ్ల మొక్కలను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ పీసీ రమేష్, దాసు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి ధర్నాను విజయవంతం చేయాలి

కురవి: రైతులకు రుణమాఫీ మొత్తం అందలేదని, అందుకు నిరసనగా నేడు మండల కేంద్రంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటలాలయ్య బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

సన్మానం

కేసముద్రం: ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన అరుంధతి సేవా ట్రస్టు చైర్మన్ భుక్యా బాలునాయక్‌ను మంగళవారం రాత్రి మండల కేంద్రంలో 1988–89 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో నరేందర్, ప్రేమ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, రామచందర్, తోట సుధాకర్, శంకర్ పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగిపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కేసముద్రం: కేసముద్రంవిలేజ్ జీపీలో పనిచేసే ఓ ఉద్యోగి, తనకు చెందిన స్థలాన్ని అక్రమంగా డోర్ నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతోపాటు, ఇతర ఖాళీ స్థలాలకు తన పేరున 8 డోర్ నంబర్లు తీసుకున్నాడని ఆరోపిస్తూ బాధితురాలు సట్ల తేజస్విని తెలిపారు. బుధవారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

సభ్యత్వ నమోదు

దంతాలపల్లి: పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు నిర్వహించారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

గార్ల: రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శ్రీనివాసరావు , నాయకులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు: రైతులందరికీ రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు గునిగంటి మోహన్ అన్నారు.

పోలీసులకు ఫిర్యాదు

కురవి: డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి వద్ద నిర్మించే శ్రీ వీరభద్రస్వామి ప్రాజెక్ట్ మీద ఎమ్మెల్యే రాంచంద్రునాయక్‌ను బదనాం చేయాలని చూస్తున్న దొంతు యాదగిరితోపాటు మరికొందరిపై బుధవారం సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, నాయకులు సీరోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

టీపీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



సతీష్, అధ్యక్షుడు



శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి

పెద్దవంగర: టీపీటీఎఫ్ సమావేశాన్ని మండలంలోని రామచంద్రుతండా ప్రాథమిక పాఠశాల్లో బుధవారం నిర్వహించారు. అనంతరం నూతన మండల కమిటీని జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చుంచు శ్రీశైలం, విష్ణువర్ధన్ రెడ్డిల సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చిక్కాల సతీష్, ప్రధాన కార్యదర్శిగా వల్లాల శ్రీనివాస్ నియమితులు కాగా జిల్లా కౌన్సిలర్‌గా రవీందర్‌రెడ్డి ఎన్నికయ్యాడు. కార్యదర్శులుగా లక్ష్మణ్, యుగేంధర్, కల్యాణి, ఉపాధ్యక్షులుగా ఎల్లగౌడ్, లావణ్య, సభ్యులుగా తిరుపతి రెడ్డి, మురళి, నర్సయ్య, దయాకర్ ఎన్నికయ్యారు.